ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 3 | సంచిక: 299 | పేజీలు: 6 | వెల: రూ.3/- | శనివారం 7 ఫిబ్రవరి 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి



## మూడు నెలల్లో కొత్త
# రాజకీయ పార్టీ
### ముహూర్తం కోసం ఎదురుచూస్తున్న
### జాగృతి అధ్యక్షురాలు కవిత

హైదరాబాద్, ఫిబ్రవరి 6 (ప్రభాత ఉదయం)

మరో మూడు నెలల్లో కొత్త రాజకీయ పార్టీని ప్రకటించనున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వెల్లడించారు. తన రాజకీయ భవిష్యత్తుకు సంబంధించిన కీలక నిర్ణయాన్ని సరైన సమయంలో తీసుకుంటానని చెప్పారు. తనకు సెంటిమెంట్ ఎక్కువన్న ఆమె.. మంచి మూహూర్తం కోసం ఎదురు చూస్తున్నానని తెలిపారు. కొంత కాలం గడిచిన తర్వాత తన బలం ఏంటో అందరికీ అర్థమవుతుందని కవిత వ్యాఖ్యానించారు. ప్రజలే తనను నాయకురాలిగా తీర్చిదిద్దాలని, వారి మద్దతే తనకు అసలైన బలమని పేర్కొన్నారు. బీఆర్ఎస్‌తో తనకు ఒరిగిందేమీ లేదని స్పష్టం చేసిన కవిత.. భవిష్యత్తులో తన రాజకీయ ప్రయాణం పూర్తిగా ప్రజల మద్దతుపైనే ఆధారపడి ఉంటుందన్నారు. ఈ క్రమంలోనే మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ..మిగతా 2లో

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తేనే
# అభివృద్ధి సాధ్యం

### కాళేశ్వరంపై సిబిఐ విచారణకు ఆదేశించినా పట్టించుకోని కేంద్రం
### ధర్మపురి అర్వింద్‌తో జిల్లాకు ఒరిగింది శూన్యం
### నిజామాబాద్ రైతుల పోరాటం ఆదర్శం
### బిజెపి, బిఆర్ఎస్‌లను నమ్ముకుంటే నట్టేట ముంచుతారు
### కేసీఆర్‌కు దత్తపుత్రుడిగా కిషన్ రెడ్డి
### నిజామాబాద్ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి



నిజామాబాద్, ఫిబ్రవరి 6 (ప్రభాత ఉదయం)

నిజామాబాద్ రైతుల పోరాటం దేశానికే ఆదర్శమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. నిజామాబాద్‌లోని వ్యవసాయం తెలంగాణకే కాదు, దేశానికే ఆదర్శమన్నారు. నిజామాబాద్ జిల్లాలోని ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు అదనపు నిధులు ఇవ్వడానికి ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. నిజామాబాద్ జిల్లా బర్దిపూర్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ సూచనలతో ఈ జిల్లాలో అభివృద్ధి పనులు చేస్తున్నాం. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయబోతున్నాం. మన వాళ్లు కార్పొరేటర్లుగా ఉంటే అభివృద్ధి జరుగుతుందని అన్నారు. నేను అందరివాడిని. నాకు కులం, మతం లేదు. ఈ జిల్లా గొప్ప నాయకులను అందించింది. మున్సిపల్ ఎన్నికల్లో విలక్షణమైన తీర్పు ఇవ్వాలి. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నిజామాబాద్ మురికి కూపంగా మారిందని మండిపడ్డారు. ధర్మపురి అర్వింద్‌ను ఎంపీగా రెండుసార్లు గెలిపించినా.. కేంద్రంలోని భాజపా ప్రభుత్వం ఈ ప్రాంతానికి ..మిగతా 2లో

# పార్టీ ఫిరాయింపు కేసు వాయిదా

### విచారణను మూడు వారాల పాటు వాయిదా: సుప్రీంకోర్టు
### మూడు వారాల్లో ప్రక్రియ పూర్తి చేయాలని స్పీకర్‌కు ఆదేశం



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 (ప్రభాత ఉదయం)

తెలంగాణ రాజకీయాల్లో అత్యంత ఆసక్తి రేపుతున్న పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు విచారణను సుప్రీంకోర్టు మూడు వారాల పాటు వాయిదా వేసింది. న్యాయస్థానంలో తాజాగా జరిగిన విచారణలో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ అగస్టిన్ జార్జ్‌లతో కూడిన ధర్మాసనం.. బీఆర్ఎస్, బీజేపీ దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ చేపట్టింది. తెలంగాణ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపిస్తూ.. అనర్హత పిటిషన్లపై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వద్ద విచారణ ప్రస్తుతం కొనసాగుతోందని కోర్టుకు స్పష్టం ..మిగతా 2లో

## తెలంగాణలో
# పవన్ ప్రచారం రద్దు
### స్థానికంలో ప్రచారం లేనట్లే
### బీజేపీకి మద్దతుగా చేయాలని తొలుత నిర్ణయం

హైదరాబాద్, ఫిబ్రవరి 6 (ప్రభాత ఉదయం)



తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ హాట్ టాపిక్‌గా మారింది. ఓవైపు అధికారపక్షం.. మరోవైపు ప్రతిపక్షాలు.. పోటాపోటీగా సిద్ధమవుతున్న వేళ.. జనసేన సైతం పుర పోరులోకి ఎంట్రీ ఇవ్వడం ఆసక్తిరేపింది. ప్రచారానికి పవన్ వస్తున్నారనే ముచ్చట.. మరింత హీటు పుట్టించింది. అయితే జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మున్సిపల్ ఎన్నికల ప్రచార కార్యక్రమాలు ..మిగతా 2లో



# ఆపరేషన్ జాక్ సక్సెస్
### ఎట్టకేలకు చిక్కిన బెంగాల్ టైగర్
### ఊపిరిపీల్చుకున్న తూ.గో. జనం

రాజమహేంద్రవరం ఫిబ్రవరి 6 (ప్రభాత ఉదయం)

తూర్పుగోదావరి జిల్లా ప్రజలను కంటిమీద కునుకు లేకుండా చేసిన రాయవరం పులి ఎపిసోడ్ ఎట్టకేలకు ముగిసింది. రాయవరం మండలం కూర్మాపురంలోని ఒక పాడుబడిన పాత ఇంట్లో బెంగాల్ టైగర్‌ను అటవీ శాఖ అధికారులు , పోలీసులు అత్యంత చాకచక్యంగా బంధించారు. గత పదిహేను రోజులుగా ప్రత్తిపాడు, అనపర్తి, రామచంద్రాపురం పరిసరాలను వణికించిన ఈ పులి, చివరకు అధికారుల పకడ్బందీ ప్లాన్‌తో చిక్కింది. పాడుబడిన ఇంటి నుంచి గురక శబ్దాలు వస్తున్నట్లు గుర్తించిన అధికారులు, అది గాఢ నిద్రలో ఉండగానే ఆపరేషన్‌ను వేగవంతం చేశారు. నిజానికి పులిని బోనులోకి రప్పించేందుకు అధికారులు వేసిన ఎర ఫలించకపోవడం తో, ప్లాన్-బి ని అమలులోకి తెచ్చారు. శిథిలావస్థలో ఉన్న ఆ ఇంటి లోపలికి వెళ్లడం ప్రాణసంకటమని ..మిగతా 2లో

# శ్రీశైలంలోనూ లడ్డూ కల్తీ
### బాత్రూం క్లీనింగ్ కెమికల్స్‌తో లడ్డూ.. వైసీపీ హయాంలో కల్తీ చేసారు
### ఎన్ డీడీబి రిపోర్టుతోనే చెబుతున్నా
### ఆధారాలు లేకుండా ఎప్పుడూ మాట్లాడను: సీఎం చంద్రబాబు నాయుడు వ్యాఖ్యలు



కర్నూలు ఫిబ్రవరి 6 (ప్రభాత ఉదయం)

తిరుమల శ్రీవారి లడ్డూ కేసు విషయంలో మరోసారి సీఎం చంద్రబాబునాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. బాత్‌రూమ్‌లు క్లీన్ చేసే కెమికల్స్ ను ఉపయోగించి వైసీపీ హయాంలో లడ్డూను తయారు చేశారని ఆరోపించారు. ఎన్డీడీబీ రిపోర్టు ఆధారంగానే తాను మాట్లాడుతున్నానన్నారు. కల్తీ జరిగిందని వైవీ సుబ్బారెడ్డి స్వయంగా చెప్పారని చంద్రబాబు గుర్తు చేశారు. వైసీపీ హయాంలోఐదేళ్లు ఆలయాలన్నింటిలోనూ కల్తీ నెయ్యినే ఉపయోగించి ప్రసాదాలు తయారు చేశారన్నారు. శ్రీశైలంలోనూ కల్తీ జరిగినట్లుగా తేలిందని చెప్పారు. కర్నూలు జిల్లాలో రైతులకు పాస్‌బుక్‌లు ఇచ్చే కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం కలుగొట్ల గ్రామంలో నిర్వహించిన మీ భూమి - మీ హక్కు ' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డూ తయారీ కోసం వాడిన నెయ్యిని బాత్రూమ్ క్లీన్ చేసే కెమికల్స్" తో తయారు చేశారని ..మిగతా 2లో

# భక్తులు మౌనం వీడాలి
### దైవ భక్తి ఉంటే సరిపోదు
### భక్తికి రక్షణ కవచంలా నిలవాలి
### లడ్డూ కల్తీపై గళమెత్తాలి
### కులాలు, ప్రాంతాలు వీడినా.. హిందూ ధర్మం ఒక్కటే
### డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పిలుపు

అమరావతి ఫిబ్రవరి 6 (ప్రభాత ఉదయం)



తిరుమల లడ్డూ ప్రసాదం అపవిత్రం కావడం మొదలుకొని హిందూ దేవాలయాల పవిత్రతపై జరుగుతున్న దాడులను ఉదహరిస్తూ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ భక్తులకు కీలకమైన పిలుపునిచ్చారు. ప్రతి భక్తుడికీ ఒక ధార్మిక బాధ్యత ఉంటుందని, దేవుడిపై కేవలం భక్తి ఉంటే సరిపోదని, ఆ భక్తికి రక్షణ కవచంగా నిలవాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన స్పష్టం చేశారు. మన ఆరాధ్య ..మిగతా 2లో

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యం



**మొదటి పేజీ తరువాయి...**

ఏమీ చేయలేదు. మోదీ మూడు సార్లు ప్రధానమంత్రి అయినా.. నిజామాబాద్ స్మార్ట్ సిటీ కాలేదు. మోదీ దగ్గర ఎంపీ అర్వింద్‌కు పరపతి ఉంటే నిజామాబాద్‌ను ఎందుకు స్మార్ట్ సిటీగా ప్రకటించలేదని ప్రశ్నించారు. కాళేశ్వరంలో ప్రాజెక్టులో అవినీతి జరిగిందని భాజపా చెప్పింది. ఆ కేసును సీబీఐకి అప్పగించాం ఏమైంది? కేసీఆర్, కేటీఆర్‌ను ఎప్పుడు అరెస్టు చేస్తారని భాజపాని అడుగుతున్నానని మరోమారు ప్రశ్నించారు. కెసీఆర్, కేటీఆర్‌ను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కాపాడుతున్నారు. కిషన్‌రెడ్డి.. కల్వకుంట్ల కిషన్‌రావుగా మారారని సీఎం విమర్శించారు. దత్తపుత్రుడు కిషన్ రెడ్డి, దొంగ పుత్రుడు కేటీఆర్ కలిసి కేసీఆర్ ను కాపాడుతున్నారుని ఆరోపించారు. కాళేశ్వరం కేసు సీబీఐ కి ఇస్తే 48 గంటల్లో కేసీఆర్ ను జైల్లో పెడతా మన్న కిషన్ రెడ్డి.. కాళేశ్వరం కేసును బీజేపీ ఎందుకు ముందుకు సాగనీయడం లేదు.. సీబీఐ విచారణ చేయాలని కోరినా ఇప్పుడు ఎందుకు చేయటం లేదని ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలు దొందు దొందే ..నిజామాబాద్ జిల్లాలో బీజేపీ, బీఆర్ఎస్ లను గెలిపిస్తే అభివృద్ధి జరగదని అన్నారు. బీజేపీనుంచి ఇద్దరు కేంద్ర మంత్రులన్నా.. నిధులు తెచ్చింది నిల్ అన్నారు. జిల్లా అభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ పనిచేస్తోందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు గెలవాలంటే కాంగ్రెస్ ను గెలిపించుకోవాలన్నారు. అభివృద్దే లక్ష్యంగా నిజామాబాద్ జిల్లాలో అనేక సంక్షేమ కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశాం.. ఒక కార్పొరేషన్, ఏడు మున్సిపాలిటీలలోవెయ్యి కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు సీఎం రేంత్ రెడ్డి.రూ.600కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌నిర్మిస్తున్నామన్నారు. నిజామాబాద్ జిల్లా అభివృద్ధికి 100 శాతం సహకరిస్తా..నిధులిచ్చే బాధ్యత నాది.. నిజామాబాద్ ను అభివృద్ధి చేసే బాధ్యత నాది అని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్,సలహాదారు సుదర్శన్ రెడ్డి, మంత్రులు,ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలంలోనూ లడ్డూ కల్తీ

**మొదటి పేజీ తరువాయి...**



ఆయన ఆరోపించారు. అపరిశుభ్రమైన పద్ధతుల్లో, రసాయనాలు కలిపి తయారు చేసిన ఆ కల్తీ నెయ్యిని వాడి భక్తుల మనోభావాలను దెబ్బతీశారని విమర్శించారు. తాను చేస్తున్న ఈ ఆరోపణలు గాలిలో చేస్తున్నవి కావని, నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డ్ నివేదిక ఆధారంగానే ఈ విషయాలు చెబుతున్నానని స్పష్టం చేశారు. ఆధారాలు లేకుండా తాను ఎప్పుడూ మాట్లాడనని ఆయన స్పష్టం చేశారు. కేవలం తిరుమల మాత్రమే కాకుండా, శ్రీశైలం క్షేత్రంలోనూ ప్రసాదాల తయారీలో గత ప్రభుత్వం కల్తీ నెయ్యిని వాడిందని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలోని ప్రధాన దేవాలయాలన్నింటినీ గత ఐదేళ్లలో అపవిత్రం చేశారని అసహనం వ్యక్తం చేశారు. లడ్డూ కల్తీ విషయంలో సీబీఐ సిట్ క్లీన్ చిట్ ఇచ్చాయన్న వార్తలను ఆయన కొట్టిపారేశారు. సిట్ తన నివేదికలో కల్తీ జరిగినట్లు స్పష్టంగా పేర్కొందని, వైవీ సుబ్బారెడ్డి కూడా ఈ విషయాన్ని స్వయంగా చెప్పారని ఆయన గుర్తు చేశారు. వైసీపీ నేతలు మనుషులతోనే కాదు, దేవుడితో కూడా పెట్టుకున్నారని.. వేంకటేశ్వరస్వామిని అపవిత్రం చేసిన ఈ మహా పాపం ఊరికే పోదని, దోషులు కచ్చితంగా శిక్ష అనుభవిస్తారని హెచ్చరించారు. కల్తీ ప్రసాదంతో టీటీడీని అపవిత్రం చేస్తే దానిని సరిదిద్దే ప్రయత్నం చేశానని చంద్రబాబు తెలిపారు. గతంలో లడ్డూకి, ఇప్పుడు అందించే లడ్డూకు చాలా వ్యత్యాసం ఉంది. పరామర్శల పేరుతో గుంటూరు వెళ్లేందుకు 6 గంటలు పట్టేలా వ్యవహరించారు. మరే వాహనాలు వెళ్లకుండా వాహనదారులను ఇబ్బందులు పెట్టారు గతంలో కాన్వాయ్ కింద సింగయ్య అనే వ్యక్తిని తొక్కించేశారు. బంగారుపాళ్యంలో మామిడి కాయలను కిందపడేసి తొక్కించేసి రౌడీయిజం చేశారు. బలప్రదర్శన ఎన్నికల సమయంలో చేయాలి. ప్రజా సమస్యల కోసం పోరాడకుండా రాజకీయం కోసమే బలప్రదర్శన చేస్తున్నారు. ఈ తరహా రాజకీయాన్ని ఎదుర్కోవటం తనకు తెలుసని చంద్రబాబు అన్నారు.

# ఆపరేషన్ జాక్ సక్సెస్

**మొదటి పేజీ తరువాయి...**

భావించిన అధికారులు, ఇంటి పైకప్పు నుంచి రంధ్రం చేసి పులి కదలికలను నిశితంగా గమనించారు. డ్రోన్ కెమెరాల సాయంతో పులి ఎక్కడ నక్కి ఉందో కచ్చితంగా గుర్తించారు. సమయం కోసం వేచి చూసిన షూటర్లు, ఆ ఇంటి నుంచి బయటకు వచ్చే సమయంలో మత్తు ఇంజక్షన్‌ను గురి తప్పకుండా షూట్ చేశారు. మత్తు ఇంజక్షన్ తగలగానే కాసేపు గర్జించిన ఆ బెంగాల్ టైగర్, కొద్దిసేపటికే మత్తులోకి జారుకుంది. పులి పూర్తిగా స్పృహ కోల్పోయిందని నిర్ధారించుకున్న తర్వాత, అటవీ శాఖ సిబ్బంది, పోలీసులు అత్యంత జాగ్రత్తగా లోపలికి ప్రవేశించి దానిని నెట్ సహాయంతో బంధించారు. అనంతరం సురక్షితంగా బయటకు తీసుకువచ్చి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనంలోకి తరలించారు. ఈ ఆపరేషన్ విజయవంతం కావడంతో కూర్మాపురం గ్రామస్తులతో పాటు జిల్లా యంత్రాంగం ఒక్కసారిగా ఊపిరి పీల్చుకుంది. గతంలో కాకినాడ జిల్లాలో పులిని పట్టుకునేందుకు నెలల తరబడి కష్టపడాల్సి వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, ఈసారి అధికారులు అత్యంత వేగంగా స్పందించారు. 144 సెక్షన్ విధించి, నైట్ విజన్ కెమెరాలతో నిరంతరం పర్యవేక్షించడం వల్లే ఈ విజయం సాధ్యమైందని అధికారులు తెలిపారు. పట్టుబడిన పులిని ఆరోగ్య పరీక్షల నిమిత్తం జూ పార్కుకు లేదా సురక్షితమైన అటవీ ప్రాంతానికి తరలించనున్నారు. దీంతో గత రెండు వారాలుగా సాగుతున్న పులి భయం నుంచి ప్రజలకు విముక్తి లభించినట్లయింది.

# మూడు నెలల్లో కొత్త రాజకీయ పార్టీ

**మొదటి పేజీ తరువాయి...**

కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు ఎందుకు ప్రచారం చేయడం లేదని కవిత ప్రశ్నించారు. జాగృతి సంస్థ పోటీ చేస్తున్న ప్రాంతాల్లో హరీశ్ రావు ఎందుకు తిరుగుతున్నారని నిలదీశారు. అలాగే కేటీఆర్ సిరిసిల్ల నియోజకవర్గానికే ఎందుకు పరిమితమయ్యారని ఆమె ప్రశ్నల వర్షం కురిపించారు. తనపై విమర్శలు చేస్తున్న వారిపై కవిత ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'గుంటనక్క, గూఢచారి' వంటి పేర్లు వారికి నప్పుతాయి కాబట్టే అలా పిలుస్తున్నాన న్నారు. రాజకీయాల్లో విమర్శలు సహజమేనని, కానీ వ్యక్తిగత ఆరోపణలు చేస్తే తాను కూడా మౌనంగా ఉండబోనని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో తన రాజకీయ వ్యూహం మరింత స్పష్టంగా ఉంటుందని, కొత్త పార్టీ ప్రకటనతో తెలంగాణ రాజకీయాల్లో కొత్త చర్చ మొదలవుతుందని కవిత చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఇదిలావుంటే ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఫార్వర్డ్ బ్లాక్ గుర్తుపై జాగృతి అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

# పార్టీ ఫిరాయింపు కేసు వాయిదా

**మొదటి పేజీ తరువాయి...**

చేశారు. ఈ పక్రియ పూర్తి చేయడానికి మరో మూడు వారాల సమయం కావాలని ఆయన కోరారు. అసెంబ్లీ స్పీకర్‌కు ఇప్పటికే తగినంత సమయం ఇచ్చామని గతంలోనే గుర్తు చేసిన ధర్మాసనం, ఈసారి స్పీకర్ నిర్ణయం పాజిటివ్‌గా ఉండాలని స్పష్టం చేసింది. సింఘ్వి విన్నపాన్ని మన్నిస్తూ, తదుపరి విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది. ఆ సమయానికి స్పీకర్ తీసుకున్న నిర్ణయాల పూర్తి సమాచారాన్ని సమర్పించాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. బీజేపీ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి కూడా ఈ వ్యవహారంలో స్పీకర్‌పై కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాలను స్పీకర్ అమలు చేయలేదని మహేశ్వర్ రెడ్డి తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఆయన దాఖలు చేసిన ఈ ధిక్కరణ పిటిషన్‌ను కూడా ప్రధాన పిటిషన్‌తో కలిపి విచారిస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు తాజా ఆదేశాలతో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మూడు వారాల గడువులోగా ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది ఇప్పుడు ఉత్కంఠగా మారింది. కోర్టు పర్యవేక్షణలో ఉన్న ఈ కేసు తెలంగాణ రాజకీయ భవిష్యత్తుపై ప్రభావం చూపే అవకాశం ఉంది.



# గడ్చిరోలిలో మరోమారు కాల్పులు

## ముగ్గురు మావోయిస్టుల మృతి

**రాయపూర్, ఫిబ్రవరి 6 (ప్రభాత ఉదయం)**

మహారాష్ట్ర - ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతాల్లో పోలీస్ భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పులు జరిగాయి. గడ్చిరోలి అడవుల్లో జరిగిన ఈ కాల్పుల ఘటనలో భారీ నష్టం వాటిల్లింది. అటవీ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలు ఉన్నాయని ఇంటెలిజెన్స్ సమాచారం అందడంతో.. పోలీసులు, భద్రతా బలగాలు గురువారం నుంచి గాలింపు చర్యలు చేపట్టాయి. భద్రతా బలగాలు అడవిలోకి ప్రవేశించగానే మావోయిస్టుల వైపు నుంచి కాల్పులు మొదలయ్యాయి. ప్రతిగా బలగాలు జరిపిన కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మరణించారు. ఈ హోరాహోరీ పోరులో కమాండో దీపక్ ప్రాణాలు కోల్పోగా, గాయపడిన మరో అధికారిని మెరుగైన చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. ఘటనాస్థలిలో ఏకే-47, ఊాఒఖీ స్వాధీనం చేసుకున్నాయి భద్రతా బలగాలు. ఘటనా స్థలంలో పోలీసులు.. ఆయుధాలు, విప్లవ సాహిత్యం, ఇతర సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఆ ప్రాంతంలో ఇంకా కొందరు మావోయిస్టులు దాగిఉండే అవకాశముందని పోలీసులు భావిస్తున్నారు. ఈ ఎన్‌కౌంటర్‌తో గడ్చిరోలి జిల్లాలో ఉత్కంఠ వాతావరణం నెలకొంది. స్థానికులను అప్రమత్తం చేసిన అధికారులు.. అటవీ ప్రాంతాల వైపు వెళ్లవద్దని సూచనలు జారీ చేశారు. ఎన్‌కౌంటర్ పూర్తైన తర్వాత మృతుల సంఖ్య, స్వాధీనం చేసుకున్న ఆయుధాల వివరాలను అధికారికంగా వెల్లడిస్తామని పోలీస్ ఉన్నతాధికారులు స్పష్టం చేశారు.

# భక్తులు మౌనం వీడాలి

**మొదటి పేజీ తరువాయి...**

దైవాలను లేదా ధర్మాన్ని ఎవరైనా అవహేళన చేసినప్పుడు బాధపడుతూ మౌనంగా ఉండిపోవడం ఇకపై సరికాదని..తమ ఆగ్రహాన్ని గళమెత్తి చాటాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ మేరకు సోషల్ మీడియాలో ఇంగ్లిష్‌లో, హిందీలో పోస్టులు పెట్టారు. మనం కులాలు, భాషలు, ప్రాంతాలు లేదా వివిధ పద్ధతులతో విడిపోయి ఉండవచ్చు, కానీ మన ధర్మం, మన ఆరాధ్య దైవాలు ఒక్కటేనని పవన్ కల్యాణ్ గుర్తుచేశారు. ఎవరైనా ఉద్దేశపూర్వకంగా హిందూ ధర్మాన్ని , భక్తుల విశ్వాసాలను అవమానించినప్పుడు... భక్తులు తమ ఆగ్రహాన్ని బహిరంగంగా నిరసించడం అత్యవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. మౌనంగా ఉండటం వల్ల హిందూ ధర్మం గొంతు బలహీనపడుతుందని, అందుకే ప్రతి భక్తుడు కేవలం ఆరాధకుడిగానే కాకుండా తన విశ్వాసానికి రక్షకుడు కావాలని ఆయన ఆకాంక్షించారు. ధర్మ రక్షణ అంటే ఇతర మతాలకు వ్యతిరేకంగా ఉండటం కాదని పవన్ కల్యాణ్ చాలా స్పష్టంగా వివరించారు. ఎవరినీ అవమానించడం లేదా ఎవరిపైనో ద్వేషం పెంచుకోవడం హిందూ ధర్మం ఉద్దేశం కాదని, కేవలం మన ధర్మం గౌరవాన్ని, మర్యాదను కాపాడుకోవడం మాత్రమేనని ఆయన నొక్కి చెబుతున్నారు. సనాతన ధర్మం వసుధైవ కుటుంబకం అని బోధిస్తుందని, అయితే ఆ ధర్మాన్ని అగౌరవపరిచే వారి పట్ల మౌనంగా ఉండటం చేతకానితనం అవుతుందని ఆయన హెచ్చరించారు. ఈ మొత్తం వ్యవహారంలో పవన్ కల్యాణ్ రాజకీయాలకు అతీతంగా ధర్మ రక్షణ అనే అంశాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. గతాన్ని వదిలేసి ముందుకు వెళ్లే ధోరణిని పక్కనపెట్టి, వర్తమానంలో ధర్మం పట్ల జరుగుతున్న అన్యాయాలను ఎదిరించాలని ఆయన కోరుతున్నారు. ఇందుకోసం వారాహి సనాతన ధర్మ రక్షణ వింగ్ వంటి వేదికలను కూడా ఆయన సిద్ధం చేస్తున్నారు. భక్తిని సామాజిక బాధ్యతతో ముడిపెడుతూ ఆయన చేసిన ఈ ట్వీట్ వైరల్ అవుతోంది.

# తెలంగాణలో పవన్ ప్రచారం రద్దు

**మొదటి పేజీ తరువాయి...**

రద్దయ్యాయి. కొన్ని అనివార్య కారణాల వల్ల రద్దు చేసుకున్నట్లు స్వయంగా పవన్ కల్యాణ్ వెల్లడించారు. దీంతో జనసేన-బీజేపీ అభ్యర్థుల్లో నిరాశ ఎదురైంది. శనివారం, ఆదివారం ఆయన ప్రచారానికి సంబంధించిన షెడ్యూల్‌ను సైతం ఖరారు అయ్యింది. మున్సిపల్ ఎన్నికల్లో పలుచోట్ల బరిలో దిగిన తమ పార్టీ అభ్యర్థుల పక్షాన ప్రచారం చేసేందుకు పవన్ కల్యాణ్ రెండ్రోజుల పాటు తెలంగాణలో పర్యటించాలని భావించారు. ఈ మేరకు తమ పార్టీ ముఖ్యనేతలతో సమావేశమై చర్చించారు. అంతేకాదు, తన మిత్రపక్షం బీజేపీ అభ్యర్థులకు మద్దతుగానూ పవన్ ప్రచారం చేయాలనుకున్నారు. ఇప్పటికే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు, కేంద్రమంత్రి కిషన్రెడ్డిా పవన్‌ను కలిసి ఆహ్వానం పలికారు. ఇదిలావుంటే, తెలంగాణలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో బీజేపీకి బలమైన ఓటు బ్యాంకు ఉంది. ఇప్పుడు అదే పట్టణ ఓటర్లలో పవన్ కళ్యాణ్‌కు ఉన్న ఇమేజ్, ముఖ్యంగా యువతలో ఉన్న క్రేజ్ కారణంగా ఓట్లను చీలకుండా బీజేపీ పవన్ కల్యాణ్‌ను రంగంలోకి దింపాలని భావించింది. ఇప్పటికే తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డిలు హైదరాబాద్‌లో పవన్ కల్యాణ్‌తో భేటీ అయ్యారు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికలలో తమ పార్టీకి మద్దతు ఇవ్వాలని వారు పవన్‌ను కోరారు. దీంతో పవన్ కల్యాణ్ బీజేపీకి పూర్తి మద్దతు ప్రకటించారు. తమ పార్టీ అభ్యర్థుల కోసం ప్రచారం చేసేందుకు అంగీకరించారు. అయితే అనూహ్యంగా పవన్ కల్యాణ్ ప్రచారం రద్దు కావడం ఆసక్తిగా మారింది. ఇదిలావుంటే ఫిబ్రవరి 11వ తేదీన జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా 336 వార్డుల్లో జనసేన పార్టీ పోటీ చేస్తున్నట్లు తెలంగాణ జనసేన పార్టీ ఒక ప్రకటనలో తెలిపింది. ఇందుకు సంబంధించి పార్టీ అభ్యర్థుల బీ-ఫారమ్‌లు దాఖలు చేయగా, స్థానిక ఎన్నికల రిటర్నింగ్ అధికారులు నామినేషన్లను ఆమోదించారు. ఈ ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థులు గాజు గ్లాస్ గుర్తుపై పోటీ చేయనున్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో తెలంగాణ రాష్ట్రంలోని జనసైనికులు, వీరమహిళలు ఉత్సాహంగా పాల్గొని, పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని జనపార్టీ తెలంగాణ శాఖ ప్రకటనలో పేర్కొంది.

# రెపోరేట్‌లో కానరాని మార్పులు

## యధాతథంగా ద్రవ్యపరపతి విధానం

## ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 (ప్రభాత ఉదయం)**



రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక వడ్డీరేట్లలో ఎలాంటి మార్పు చేయలేదు. మునుపటి వడ్డీరేట్లను యథాతథంగా ఉంచింది. ఈ మేరకు శుక్రవారం ద్రవ్య పరపతి విధాన సమీక్షలో తీసుకున్న నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా శుక్రవారం వెల్లడించారు. ఈసారి రెపో రేటులో ఎలాంటి మార్పు లేదని, 5.25 శాతం వద్దే కొనసాగిస్తున్నట్లు తెలిపారు. కేంద్రం బ్జడెట్‌ను ప్రవేశపెట్టిన తర్వాత ఆర్‌బీఐ నిర్వహించిన తొలి ద్వైమాసిక సమీక్ష ఇది. గత ఏడాది ఈ వడ్డీరేట్లను రిజర్వ్ బ్యాంక్ పలుమార్లు సవరించింది. 2025 ఫిబ్రవరి, ఏప్రిల్‌లో కీలక వడ్డీరేట్లను 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గించిన ఆర్‌బీఐ.. జూన్ సమీక్షలో ఏకంగా 50 బేసిస్ పాయింట్లు కోతపెట్టింది. ఆ తర్వాత డిసెంబర్‌లో మరో పావు శాతం తగ్గించింది. దాంతో గత ఏడాది మొత్తంగా రెపో రేటు 1.25 శాతం వరకు దిగొచ్చింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 7.4 శాతం వృద్ధి నమోదవుతుందని ఆర్బీఐ అంచనా వేసింది. వచ్చే ఆర్థిక సంవత్సరం (2026-27) తొలి త్రైమాసికంలో 6.9 శాతం, రెండో త్రైమాసికంలో 7 శాతం వృద్ధి నమోదవ్వొచ్చని పేర్కొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణం 2.1 శాతంగా ఉండొచ్చని తెలిపింది. అదేవిధంగా 2026-27 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో 4 శాతం, రెండో త్రైమాసికంలో 4.2 శాతం ద్రవ్యోల్బణం నమోదు కావచ్చని అర్బీఐ అంచనా వేసింది. కాగా జనవరి చివరి నాటికి ఫారెక్స్ నిల్వలు 723.8 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. వ్యవస్థలో ద్రవ్య లభ్యత రోజువారీ సగటున రూ.75 వేల కోట్లుగా ఉంది.

# మోడీ హటావో -దేశ్‌కు బచావో

**నాలుగు లేబర్ కోడ్‌లతో కార్మికుల బ్రతుకులు బుగ్గిపాలు**

**కార్మిక హక్కుల హననం మోడీ పాలనలోనే : పానుగంటి పర్వతాలు**

**44 కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసిన కేంద్ర ప్రభుత్వం**

**కార్పొరేట్‌లకు లాభాలు ఉ కార్మికులకు శ్రమదోపిడీ**

**నిరుద్యోగాన్ని అరికట్టడంలో కేంద్రం ఘోర వైఫల్యం**

**రైతుల తర్వాత ప్రజలపై విద్యుత్ భారాలు**

**నల్ల చట్టాలకు ఏఐటీయూసీ తీవ్ర వ్యతిరేకత**

**ఫిబ్రవరి 12 సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి : వనంపల్లి జైపాల్ రెడ్డి**

**దేశవ్యాప్తంగా కార్మిక వర్గం ఐక్య ఉద్యమానికి సిద్ధం**

**సమాన పనికి సమాన వేతనం అమలు కావాలి**

**మున్సిపల్ కార్మికుల సమస్యలపై ఉద్ధృత పోరాటాలు**

**హైదర్‌గూడ రాంబాగ్ లో గోడపత్రికల విడుదల - సమ్మె ప్రచారానికి ఊపు**




**రాజేంద్రనగర్ , ఫిబ్రవరి 6(ప్రభాత ఉదయం)**

నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఉద్యోగ, కార్మిక వ్యతిరేక విధానాలు దేశ కార్మిక వర్గంతో పాటు సామాన్య ప్రజల జీవితాలను తీవ్ర సంక్షోభంలోకి నెట్టేస్తున్నాయని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు తీవ్రంగా హెచ్చరించారు.

“మోడీ హటావో ఉ దేశ్‌కు బచావో” అనే నినాదంతో పోరాడకపోతే కార్మికులకే కాదు, ప్రజలకూ మనుగడ ఉండదని ఆయన స్పష్టం చేశారు.నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలనే డిమాండ్‌తో ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా జరగనున్న సార్వత్రిక కార్మిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ, రాజేంద్రనగర్ మండల పరిధిలోని హైదర్‌గూడ ప్రాంతంలో మున్సిపల్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పానుగంటి పర్వతాలు ముఖ్య అతిథిగా పాల్గొని గోడపత్రికలను విడుదల చేశారు.ఈ కార్యక్రమం ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి, మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.

పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో అమలులో ఉన్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి కార్మిక హక్కులను పూర్తిగా నిర్వీర్యం చేశారని తీవ్రంగా విమర్శించారు. ఈ కార్మిక వ్యతిరేక చర్యలను తిప్పికొట్టేందుకు దేశంలోని అఖిల భారత కార్మిక సంఘాలన్నీ ఐక్యంగా సమ్మెకు పిలుపునిచ్చాయని తెలిపారు.వ్యవసాయ నల్ల చట్టాలతో రైతాంగాన్ని తీవ్రంగా దెబ్బతీసిన మోడీ ప్రభుత్వం, ఇప్పుడు విద్యుత్ నూతన చట్టాల పేరుతో వినియోగదారులపై, ప్రజలపై అదనపు భారాలు మోపుతోందని ఆరోపించారు. కార్పొరేట్ పెట్టుబడిదారులకు లాభాలు చేకూరుస్తూ, కార్మికులపై శ్రమదోపిడీ పెంచుతోందని మండిపడ్డారు.దేశంలో రోజురోజుకు నిరుద్యోగం పెరుగుతున్నా దాన్ని అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, ఇది ఘోర వైఫల్యమని వ్యాఖ్యానించారు.

వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూౌసుప్రీంకోర్టు గైడ్‌లైన్స్ ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాల్సి ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం దాన్ని పట్టించుకోవడం లేదని విమర్శించారు. మున్సిపల్ రంగంలో పేరుకుపోయిన సమస్యలపై రాబోయే రోజుల్లో ఉద్ధృత ఆందోళన పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ పోస్టర్ విడుదల కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కె.చందు యాదవ్, శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్స్ చంద్రయ్య, వినయ్, శంకరయ్య, హరి, కృష్ణ, సురేష్, అశోక్, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ రంగారెడ్డి జిల్లా మాజీ కార్యదర్శి పుస్తకాల నర్సింగ్ రావు

## రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయాన్ని రాజేంద్రనగర్ లోనే ఏర్పాటు చేయాలి

**సీపీఐ నాయకుల డిమాండ్**

**బుద్వేల్, ఫిబ్రవరి 6 (ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయాన్ని రాజేంద్రనగర్ లోనే ఏర్పాటు చేయాలని సీపీఐ రంగారెడ్డి జిల్లా మాజీ కార్యదర్శి పుస్తకాల నర్సింగ్ రావు అన్నారు. బుద్వేల్ లోని సీపీఐ రాజేంద్రనగర్ మండల కార్యాలయం (ఏఆర్ దేవరాజ్ భవన్) లో శుక్రవారం రాజేంద్రనగర్ మండల సీపీఐ కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి అధ్యక్షతన ఎర్రబోడ శాఖ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పుస్తకాల నర్సింగ్ రావు మాట్లాడుతూ, కొందరు అధికారులు ప్రజా పరి పాలనను అస్తవ్యస్థంగా తయారు చేశారన్నారు. గ్రేటర్ కమిషనర్ జారీ చేసిన గెజిట్ లో రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయం ప్రస్తుతమున్న రాజేంద్రనగర్ సర్కిల్ లోనే ఉంటుందని, అత్తాపూర్ సర్కిల్, కార్యాలయం అత్తాపూర్ వార్డు కార్యాలయంలో కొనసాగుతుందని ఉత్తర్వులు జారీ చేశారన్నారు. అయితే అధికారులు రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయాన్ని కిస్మత్పూర్ లో పూర్వ బండ్లగూడ మున్సిపల్ కార్పోరేషన్ భవనంలోకి మార్చి, అత్తాపూర్ సర్కిల్ ను రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలోకి మార్చడం జరిగిందన్నారు. దీంతో రాజేంద్రనగర్ డివిజన్ ప్రజలు ఏదైన పనిమీద కార్యాలయానికి వెళ్లాలంటే కిస్మత్పూర్ కు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అలా కాకుండ రాజేంద్రనగర్ పేరు తో ఉన్న సర్కిల్ కార్యాలయాన్ని రాజేంద్రనగర్ లోనే కొనసాగింపచేయాలన్నారు. కార్యాలయం బాగుంది కదా అని ఇతర ప్రాంతాలకు కార్యాలయాలను తరలిస్తే ఎలా అని ప్రశ్నించారు. ఈ విషయమై గ్రేటర్ ఉన్నతాధికారులు ఆలోచించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు జి. సత్యం, డి రాంచందర్, కె వాణి, క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.



అదనపు తరగతి గదులను ప్రారంభిస్తున్న దాతలు..




ఫ్రాంక్లిన్ టెంపుల్ టన్ సహకారంతో నిర్మాణం చేసిన అదనపు తరగతుల వద్ద కూర్చున్న విద్యార్థులు

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కార్పొరేట్ సంస్థలు సహకరించడం సంతోషకరం

**ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత**

**బుద్వేల్, ఫిబ్రవరి 6 (ప్రభాత ఉదయం)**

అత్తాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన నాలుగు అదనపు తరగతి గదులను శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత తో కలసి దాతలైన ప్రాంక్లిన్ టెంపుల్స్, రౌండ్ టేబుల్ ఇండియా సంస్థల ప్రతినిధులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత మాట్లాడుతూ, కార్పోరేట్ సంస్థలు మానవీయ కోణం లో స్పందించి ముందుకు వచ్చి ఆర్థిక సహకారం చేసినప్పుడే ప్రభుత్వ పాఠశాలలు బాగుపడతాయన్నారు. అత్తాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాలుగు అదనపు తరగతి గదులను నిర్మించిన ప్రాంక్లిన్ టెంపుల్టన్, రౌండ్ టేబుల్ ఇండియా సంస్థలను ఆమె అభినందించారు. భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధికి మరింత సహకారాన్ని అందజేయాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రాంక్లిన్ టెంపుల్ టన్ హెడ్ కేధార్ కస్తూరి మాట్లాడుతూ, మా సంస్థ చేసే సహయం విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాదించడానికేనన్నారు. ఆ దిశలో విద్యార్థులు ముందుకు సాగాలన్నారు. సంస్థ మరో హెడ్ నాగలక్ష్మి మాట్లాడుతూ, అత్తాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులు సాదించినప్పుడు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి మాకు కూడా అవకాశం కలుగుతుందన్నారు. ఈ సందర్భంగా పాఠశాల చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. దాతలను పాఠశాల తరపున సన్మాణం చేశారు. కార్యక్రమంలో ప్రాంక్లిన్ టెంపుల్ టన్, రౌండ్ టేబుల్ ఇండియా సంస్థ ప్రతనిధులు గౌరవ్ గార్గ్. పణీంధ్ర, నిర్మల్ ఉప్పుగండ్ల, ఐశిక్ భట్టాచార్య. చైతన్య చిన్నం. అభిషేక్ తెగిరె, పాఠశాల కమిటీ చైర్మన్ వాణి, పీఆర్టీ యు రాజేంద్రనగర్ మండల కార్యదర్శి శ్రీనివాస సాగర్, ఉపాధ్యాయులు రజియా బేగం, సాయి ప్రసాద్, సుజాత, రోజారాణి, జ్యోతి, హేమలత, పీడీ రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మైలార్ దేవుపల్లి పోలీస్ స్టేషన్ లో రౌడీ షీటర్ లకు కౌన్సిలింగ్ ఇస్తున్న రాజేంద్రనగర్ డీసీపీ ఎస్ శ్రీనివాస్

## రౌడీ షీటర్లు గొడవలు చేస్తే తడీ పార్ చేస్తాం

**రాజేంద్రనగర్ డీసీపీ ఎన్ శ్రీనివాస్**

**బుద్వేల్, ఫిబ్రవరి 6 (ప్రభాత ఉదయం)**

రౌడీషీటర్లు సత్ప్రవర్తన తో జీవించాలని, లేని పక్షంలో వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాజేంద్రనగర్ డీసీపీ ఎస్ శ్రీనివాస్ హెచ్చరించారు. మైలార్దేవుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లుగా ఉన్న వారికి శుక్రవారం రాజేంద్రనగర్ డీసీపీ ఎస్ శ్రీనివాస్ కౌన్సిలింగ్ ఇచ్చారు. పోలీస్ స్టేషన్ పరిధిలో 60 మంది రౌడీ షీటర్లు ఉండగా శుక్రవారం నిర్వహించిన కౌన్సిలింగ్ కు 33 మంది హాజరైనారు. వారి నుద్దేశించి డీసీపీ ఎస్ శ్రీనివాస్ మాట్లాడారు. పగలు, ప్రతీకారాలకు పోవద్దన్నారు. చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు దూరంగా ఉండాలన్నారు. ప్రజలతో శాంతియుతంగా మెలగాలని సూచించారు. రాత్రి సమయాలలో బయట ఎక్కువగా తిరుగకూడదన్నారు. ఎలాంటి బెదిరింపులకు గాని, వసూళ్లకు గాని పాల్పడవద్దన్నారు. బస్తీలలో గొడవలు చేస్తే కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని. పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. మంచిగా జీవిం చాలని, బాధ్యతాయుతమైన పౌరులుగా నడుచుకోవాలన్నారు. చెప్పినా వినకుండ గొడవలు చేస్తే తడీ పార్ చేస్తామని హెచ్చరించారు. కౌన్సిలింగ్ లో చాంద్రాయణగుట్ట ఏసీపీ సుధాకర్, మైలార్దేవుపల్లి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, డీఐ మక్బూద్ అలీ తో పాటు నిబ్బంది పాల్గొన్నారు.

## నేడు శివరాంపల్లి, మైలార్ దేవుపల్లి, శంషాబాద్, కిస్మత్‌పూర్‌లలో విద్యుత్ సరఫరా అంతరాయం

**రాజేంద్రనగర్/శంషాబాద్/బండ్లగూడ, ఫిబ్రవరి 6(ప్రభాత ఉదయం)**

మైలార్ దేవుపల్లి విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్రా నిమిత్తం శనివారం విద్యుత్ సరఫరాల అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు. మైలార్ద్వేపల్లి గ్రామం విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు మైలార్ద్వేపల్లి, ప్రగతి కాలనీ, మొగల్ కాలనీ, బృందావన్ కాలనీ, టాటా నగర్, బండ్లగూడ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు అయే శాకాలని, గుమ్మడి కృష్ణారెడ్డి నగర్, అలీ నగర్, కింగ్స్ అవెన్యూ, యూసఫ్ గుల్షన్ కాలనీ, తమిళ్ బస్తి, అహ్మద్నగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు.

**కిస్మత్ పూర్ లో...**

కిస్మత్పూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో శనివారం మధ్యాహ్నం రెండున్నర నుండి సాయంత్రం 5:30 వరకు వివిధ మరమ్మత్తుల నిమిత్తం సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ మల్లేష్ రాజ్ తెలిపారు. జె ఎన్ ఎన్ ఆర్ యు ఎన్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన బ్యాంక్ కాలనీ, గాయత్రీ నగర్, యాదవ మిత్ర కాలనీ, భారతి నగర్, సాయిబాబా నగర్, ప్రశాంత్ నగర్ కాలనీ, బృందావన్ కాలనీ, విజయనగర్ కాలనీ, ఓల్డ్ గ్రామపంచాయతీ పరిసర ప్రాంతాలు, బండ్లగూడ విద్యాపీఠం ఫీడర్ పరిధిలో ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం ఒకటిన్నర వరకు సరస్వతీ విద్యాపీఠం, భవాని కాలనీ, సిరి ఎంక్లేవ్, శ్రీనివాసన్ ఎంక్లేవ్, ధాత్రి లేఅవుట్, ఆనంద నగర్, కృష్ణానగర్, శివాజీ యూత్ బిల్డింగ్, బండ్లగూడ జాగీర్, పోచమ్మ టెంపుల్, వికాస్ నగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ మల్లేష్ రాజ్ తెలిపారు.



**శంషాబాద్ లో...**

ధర్మ సాయి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో వివిధ పనుల నిర్వహణ నిమిత్తం, చెట్ల కొమ్మలను తొలగించడం కోసం శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ షేక్ భాషా తెలిపారు. ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు పాత పోలీస్ స్టేషన్ పరిధి, ఏకే టౌన్షిప్, బాల యేసు కాలనీ, ఏ వన్ టౌన్షిప్, వైలంకి నగర్, అహమ్మద్ నగర్, మార్తా, అక్బర్ కాలనీ, బృందావన్ కాలనీ, సిద్ధప్ప రోడ్డు, పోచమ్మ గడ్డ, సంజయ్ వాడ, చారి నగర్, శాతం రాయి, జెండా ఎక్స్ రోడ్, రైల్వే స్టేషన్ పరిధిలలో సరఫరా లో అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

**శివరాంపల్లి లో...**

శివరాంపల్లి విద్యుత్ సెక్షన్ పరిధిలో గల శ్రీదేవి కాలనీ ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1:30 వరకు భవానీ కాలనీ, ప్రేమావతి పేట, ఆదర్శనగర్, శ్రీదేవి కాలనీ, డ్రీమ్ వ్యాలీ, ప్రావిడెంట్ టవర్స్, యూనివర్సిటీ వ్యూ కాలనీ, ఖాద్రి హిల్స్ పిల్లర్ నెంబర్ 258 ప్రాంతాలలో విద్యుత్ సరఫరాల్ లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ నవీన్ తెలిపారు. విద్యుత్తు అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని ఆయా సెక్షన్ల అసిస్టెంట్ ఇంజనీర్లు కోరారు.

## గద్వాల పీజీ సెంటర్ పూర్వ విద్యార్థికి యుజిసి నెట్

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 6(ప్రభాత ఉదయం)**



జిల్లాలోని తుర్కొనిపల్లి గ్రామానికి చెందిన తిమ్మన్న, సత్యమ్మ కుమారుడు తులసి రాముడు యుజిసి నెట్ సాధించారు.స్థానిక పిజి సెంటర్, గద్వాల యందు ఎంఏ తెలుగు చదివిన తులసి రాముడు, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నిర్వహించిన యుజిసి నెట్ పరీక్షలో అర్హత సాధించి సహాయ ఆచార్యులు , పిహెచ్. డి., చేయుటకు ప్రవేశ అర్హత సాధించారు. అర్హత సాధించిన తులసి రాముడికి గద్వాల పీజీ సెంటర్ అధ్యాపకులు, మిత్రులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తులసి రాముడు మాట్లాడుతూ జెడ్పిహెచ్ఎస్ జమ్మిచేడు పాఠశాలలో విద్యావాలంటరీ గా విధులు నిర్వహిస్తూ యుజిసి నెట్ అర్హత సాధించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రధానంగా నా చదువు విషయంలో మా తల్లిదండ్రులు సపోర్ట్ , మా కుటుంబ సభ్యులు,మా అధ్యాపకులు డాక్టర్ సంధ్య రాణి పర్యవేక్షణలో మంగళగిరిమంగళగిరి శ్రీనివాసులు ప్రేరణ, బోధనలు, పోటీ పరీక్షకు ఎంతో సహాయ పడ్డాయి. ఇక ముందుకూడ బాగా చదివి జే ఆర్ ఎఫ్ ఉద్యోగంతో ఉన్నత స్థానంలో నిలిచి మా పేరెంట్స్ కు, టీచర్ల పేరు నిలబెడతాను అన్నారు.

# రాష్ట్ర పోలీస్ అకాడమీలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్‌లకు శిక్షణ





**హైదరాబాద్ ( బండ్లగూడ), ఫిబ్రవరి 6, (ప్రభాత ఉదయం)**

అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్‌ల 5 నెలల బేసిక్ ట్రైనింగ్ ప్రారంభంఆర్.బి.వి.ఆర్.ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీ, హైదరాబాద్‌లో శుక్రవారం 15 మంది అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్‌లకు సంబంధించిన 5 నెలల ప్రాథమిక శిక్షణ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ డైరెక్టర్ పి. మధుకర్ స్వామి, గెస్ట్ ఆఫ్ హానర్‌గా డిప్యూటీ డైరెక్టర్ డి.డి. వెంకటేశ్వర్లు, ఔట్‌డోర్ డిప్యూటీ డైరెక్టర్ రామమూర్తి, కోర్సు డైరెక్టర్ శ్రీ శ్రీనివాసరెడ్డి, రవాణా శాఖ కోఆర్డినేటర్ ఆర్‌టిఓ రఘునందన్ గౌడ్ హాజరై, ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి డిప్యూటీ డైరెక్టర్ పి. మధుకర్ స్వామి మాట్లాడుతూ... తెలంగాణ పోలీస్ అకాడమీ వంటి ప్రతిష్టాత్మక సంస్థలో బేసిక్ ట్రైనింగ్ చేయటం ట్రైనీలకు లభించిన సువర్ణావకాశమని అన్నారు. అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ నాయకత్వంలో ఈ అకాడమీని దేశంలోనే గొప్ప శిక్షణా సంస్థగా తీర్చిదిద్దారని ప్రశంసించారు. వేల మందిలో తమ నాలెడ్జ్, ప్రతిభతో ఎంపికైన ట్రైనీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నైపుణ్యాలు, శిక్షణ, క్రమశిక్షణ పెంపొందించుకోవాలని సూచించారు. యూనిఫాం ఉద్యోగం అనేది సేవా భావంతో చేయాలని, రోడ్డు ప్రమాదాల నివారణలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ల పాత్ర కీలకమని, ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా పోలీస్, రెవెన్యూ, ఇంజినీరింగ్, లా వంటి ఇతర శాఖలతో సమన్వయంతో పనిచేస్తూ ఎడ్యుకేషన్ ఇంజనీరింగ్ ఎన్ఫోర్స్మెంట్ సూత్రాన్ని పాటించాలని పిలుపునిచ్చారు. గెస్ట్ ఆఫ్ హానర్ డిప్యూటీ డైరెక్టర్ డి.డి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వంనుండి మూడుసార్లు ఉత్తమ శిక్షణా సంస్థగా అవార్డులు పొందిన ఈ అకాడమీ అభివృద్ధికి డైరెక్టర్ మేడం అనేక కార్యక్రమాలు అమలు చేశారని తెలిపారు. ట్రైనీ డీఎస్పీల కోసం కోట్ల రూపాయల నిధులతో మౌలిక సదుపాయాలు, వసతి సౌకర్యాలు గణనీయంగా మెరుగుపరిచారని పేర్కొన్నారు. ఔట్‌డోర్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీరామమూర్తి ఔట్‌డోర్ శిక్షణ ప్రాధాన్యతను వివరించి, ఫిజికల్ ఫిట్‌నెస్, క్రమశిక్షణ, ఫీల్డ్ స్కిల్స్‌ను క్రమపద్ధతిలో నేర్పుతూ మంచి యూనిఫాం అధికారులుగా తీర్చిదిద్దుతామని తెలిపారు. కోర్సు డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి ఐదు నెలల శిక్షణా కోర్సు వివరాలు, సిలబస్, అకాడమీలో పాటించాల్సిన నియమ నిబంధనలను ట్రైనీలకు వివరించారు. రవాణా శాఖ కోఆర్డినేటర్ ఆర్‌టిఓ రఘునందన్ గౌడ్ మాట్లాడుతూ... గత సంవత్సరం 96 మంది అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లకు ఈ అకాడమీలో డైరెక్టర్ అభిలాష బిస్త్ పర్యవేక్షణలో అత్యున్నత శిక్షణను విజయవంతంగా పూర్తి చేశామని తెలిపారు. నూతన ట్రైనీలు కూడా మంచి క్రమశిక్షణతో ఈ కోర్సును పూర్తిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ఔట్‌డోర్ డీఎస్పీ కృష్ణ ధన్యవాదాలు తెలిపారు. అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్‌ల రిపోర్టింగ్, మెడికల్ టెస్ట్ వంటి కార్యక్రమాలను ఇండోర్ డీఎస్పీ శ్రీ రామారావు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సీతెల్ క్రమపద్ధతిలో నిర్వహించారు. ఈ ఇనాగురల్ ఫంక్షన్‌లో డిప్యూటీ డైరెక్టర్లు మధుకర్ స్వామి, వెంకటేశ్వర్లు, శ్రీరామమూర్తి, అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి, డీఎస్పీలు రామారావు, ఆదూరి శ్రీనివాసరావు, కృష్ణ, అడ్మినిస్ట్రేటివ్ అధికారి యాదమ్మ, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు మహేష్, శ్రీనివాసరెడ్డి, రవాణా శాఖ అధికారులు, అకాడమీ ఇండోర్ఉఔట్‌డోర్ సిబ్బంది పాల్గొన్నారు.



# అక్రిడిటేషన్ కార్డుల జారీకి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానం

### కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

### ఈ నెల 9 నుంచి ఆన్లైన్ లో దరఖాస్తులు సమర్పించాలి

**జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 06(ప్రభాత ఉదయం):**

సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో 2026-28 సంవత్సరానికి జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అక్రెడిటేషన్ కమిటీ చైర్మన్, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితి గడువు ఈ నెల 28వ తేదీతో ముగియనున్నందున అర్హత కలిగిన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం మీడియా యాజమాన్యాలు తమ జర్నలిస్టుల పేర్ల జాబితాను జిల్లా పౌరసంబంధాల అధికారికి సమర్పించాలని సూచించారు. యాజమాన్యాల ద్వారా పంపిన పేర్లలో ఉన్న జర్నలిస్టులు సమాచార పౌరసంబంధాల శాఖ అధికారిక వెబ్ సైట్ http.ipr.telangana.gov.in ద్వారా ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జిల్లా స్థాయిలలో ఆన్ లైన్ దరఖాస్తులను ఈ నెల 9వ తేదీ నుంచి సమర్పించాలని తెలిపారు. అర్హులైన జర్నలిస్టులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.




కవాతు చేస్తున్న పోలీసులు

# శాంతియుతం వాతావరణంలో మున్సిపల్ ఎన్నికలు

### ఏసిపి పాండేరే నితిన్ చేతన్

**జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 06(ప్రభాత ఉదయం):**

జనగామ పట్టణంలో మున్సిపల్ ఎన్నికలు శాంతియుతంగా, స్వేచ్ఛాయుతంగా, న్యాయంగా నిర్వహించేందుకు ఏసిపి పాండేరే నితిన్ చేతన్ ఆధ్వర్యంలో, ఎస్ఎచ్ఓ సత్యనారాయణ రెడ్డి, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, రాపిడ్ యాక్షన్ ఫోర్స్ డిప్యూటీ కమాండెంట్ టి.పి. బగేల్, ఇన్‌స్పెక్టర్లు రమణ రెడ్డి, ఖాలిద్, 40 మంది రాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాల సహకారంతో ఎన్నికల పేట్రోలింగ్ శుక్రవారం నిర్వహించారు. సున్నితమైన, అప్రమత్తత అవసరమైన ప్రాంతాలలో పాదచర్యలతో పాటు వాహనాల ద్వారా విస్తృత పేట్రోలింగ్ చేపట్టి శాంతిభద్రతలను కాపాడడం, ఏవైనా అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నివారించడం, అలాగే ప్రజలు, ఓటర్లలో విశ్వాసాన్ని పెంపొందించడం లక్ష్యంగా చర్యలు తీసుకున్నారు. సంయుక్త పేట్రోలింగ్ ద్వారా కఠిన పర్యవేక్షణ, అత్యవసర పరిస్థితులకు తక్షణ స్పందన, పట్టణమంతటా సురక్షితమైన పోలింగ్ వాతావరణం కల్పించారు.



5వ వార్డు ప్రచారం లో భాస్కర్


# ప్రజల సమస్యలే ప్రాధాన్యం.. 5వ వార్డు అభివృద్ధే లక్ష్యం

### స్వతంత్రం అభ్యర్థి మిద్దెపాక భాస్కర్

### ఆపిల్ గుర్తుకే ఓటు వేసి నన్ను ఆశీర్వదించండి

**జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 06(ప్రభాత ఉదయం)**

జనగామ మున్సిపాలిటీ ఎన్నికలలో 5వ వార్డులో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్న మిద్దెపాక భాస్కర్ ప్రజల సమస్యలే ప్రాధాన్యం వార్డు అభివృద్ధే లక్ష్యంగా ప్రచారం లో దూసుకు పోతున్నారు. ఈ సందర్భంగా మిద్దెపాక భాస్కర్ మాట్లాడుతూ,5వ వార్డును అన్ని రంగాల్లో సమగ్రంగా అభివృద్ధి ఏకైక లక్ష్యంమన్నారు. ప్రజలను మభ్యపెట్టే అసత్య హామీలు కాదౌ అమలు చేయగలిగే, ప్రజల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకొచ్చే అభివృద్ధి కార్యక్రమాలతోనే ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. వార్డు లో స్మశాన వాటిక, మినీ కమ్యూనిటీ హాల్, సీసీ రోడ్లు, ఆధునిక డ్రైనేజీ వ్యవస్థ, నాణ్యమైన అంతర్గత రహదారులు, పరిశుభ్రమైన పారిశుద్ధ్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి పూర్తి కట్టుబాటుతో పని చేస్తాను తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు అవసరమైన మౌలిక వసతులు అవినీతికి తావులేని పరిపాలన, ప్రజల సమస్యలే తమ పాలనకు పునాది అని, ప్రజల విశ్వాసమే తమ అసలైన బలమని మిద్దెపాక భాస్కర్ పేర్కొన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో చింతకుంట్ల శ్రీనివాస్ , ఎండి అయోబ్, లింగాల అనిల్, దుసరి సంపత్, బిర్రు శివ, నిడికొండ మహేష్, బోబాల రాజు, కాసాని విజయ్, బిర్రు శ్రీధర్, వంగ మహేష్, మహిళలు, యువకులు పాల్గొన్నారు.



ర్యాండమైజేషన్ లో కలెక్టర్

# కలెక్టర్, అబ్జర్వర్ సమక్షంలో పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్

**జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 06(ప్రభాత ఉదయం):**

మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జనరల్ అబ్జర్వర్ నర్సింహా రెడ్డి ల సమక్షంలో శుక్రవారం నిర్వహించారు. కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ ప్రక్రియ ని నిర్వహించారు. ఈ ప్రక్రియను కలెక్టర్, అబ్జర్వర్ నిశితంగా పరిశీలించారు. మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్న జనగామ, స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీలకు సంబంధించి ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. జనగాం మున్సిపాలిటీ కి సంబందించి..80 పిఓ, 80 ఏపీవో,240 ఓపిఓ, లు,స్టేషన్ ఘనపూర్ కి సంబందించి..44 పిఓ, 44 ఏపీవో, 132 ఓపిఓ లను ర్యాండమైజేషన్ ద్వారా నియమించారు.ఈ కార్యక్రమం లో స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, నోడల్ అధికారి హౌసింగ్ పీడీ మాతృ నాయక్ పాల్గొన్నారు



# ఇంటింటా ప్రచారంలో కొమ్మూరి

### కాంగ్రెస్ కౌన్సిలర్ల గెలుపే లక్ష్యంగా ముమ్మరంగా ప్రచారం

### ప్రచారంలో పాల్గొన్న పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు,

### జనగామ నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

**జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 06(ప్రభాత ఉదయం):**

జనగామ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ల అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రచారంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డిలు శుక్రవారం 7వ వార్డు అభ్యర్థి షమీం సుల్తానా (బాబా), 8వ వార్డు అభ్యర్థి ఎర్ర రజిని, 10వ వార్డు అభ్యర్థి నీరేటి రజిని, 24 వ వార్డు అభ్యర్థి బాల్దే మల్లేశం ల గెలుపు కోసం ముమ్మరంగా ప్రచారం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి, జనగామ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, కొమురవెల్లి దేవస్థానం చైర్మన్ గంగం నర్సింహా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బిసి సంఘం వర్కింగ్ కమిటీ సభ్యులు జాయ మల్లేశం, వార్డు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినుల్లో భద్రత-జాగృతికి భరోసా సెంటర్ చైతన్య కార్యక్రమం

### భద్రత మీ హక్కు... అవగాహన మా బాధ్యత... గద్వాల్ భరోసా సెంటర్...!

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 6 ( ప్రభాత ఉదయం)**

గద్వాల్ జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు భరోసా సిబ్బంది ఉండవెల్లి గ్రామంలోని కృష్ణవేణి పాఠశాలలో మరియు బొంకూరు గ్రామశీలోని ప్రభుత్వ పాఠశాలలో మండల పరిషత్ , జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థినిల భద్రత, మహిళా రక్షణ, డిజిటల్ చైతన్యం వంటి కీలక అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు, పిల్లలు ఎదుర్కొనే శారీరక, మానసిక, డిజిటల్ ప్రమాదాలపై స్పష్టమైన అవగాహన కల్పిస్తూ, భరోసా సేవల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. పిల్లల రక్షణకు శక్తివంతమైన కవచంగా ఉన్న ఫోక్సో చట్టంలోని ముఖ్యాంశాలను సులభంగా అర్థమయ్యే రీతిలో చెప్పి, లైంగిక దుర్వినియోగం, వేధింపులు, ట్రాఫికింగ్‌పై ఈ చట్టం ఎలా కఠిన శిక్షలు విధిస్తుందో వివరించారు. బాధితుల రక్షణ, గోప్యత పరిరక్షణతో పాటు వేగవంతంగా న్యాయం అందించే విధానాలు కూడా తెలియజేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు “గుడ్ టచ్ ఉ బ్యాడ్ టచ్” మధ్య తేడాలు ఉదాహరణలతో వివరించడంతో పాటు, అనుచిత ప్రవర్తన ఎదురైతే వెంటనే తల్లిదండ్రులు లేదా ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు. సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని, తెలియని వ్యక్తులతో చాటింగ్ చేయడం, ఫోటోలుఉవీడియోలు షేర్ చేయడం, అనుమానాస్పద లింకులు క్లిక్ చేయడం వంటి వాటి వల్ల వచ్చే ప్రమాదాలను హెచ్చరించారు. ఆన్‌లైన్ హరాస్మెంట్‌ను నిర్లక్ష్యంగా కాకుండా వెంటనే పెద్దలకు తెలియజేయాలని, పిల్లలు ఆన్‌లైన్‌లో ఎక్కువ సమయం గడపకూడదని చైతన్యం కల్పించారు. విద్యార్థులు లక్ష్యం పెట్టుకుని చదువుకొని మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని, ప్రత్యేకంగా బాలికలకు సెల్ఫ్ డిఫెన్స్ ఎంత ముఖ్యమో వివరించారు.భరోసా సెంటర్ అందించే చట్టపరమైన సహాయం, కౌన్సెలింగ్, వైద్య సహాయం, పోలీసు రక్షణ, అత్యవసర మద్దతు వంటి సేవలు ఒకే చోట అందుబాటులో ఉంటాయని వివరించారు. అత్యవసర సేవలలో డయల్ఉ100 పోలీస్ హెల్ప్‌లైన్, 1098ఉచైల్డ్ హెల్ప్‌లైన్ నెంబర్లను విద్యార్థులకు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యూ.ఎస్.ఐ. తారక, భరోసా కేంద్రం సిబ్బంది శివాని, కవిత, కృష్ణవేణి పాఠశాల ప్రిన్సిపాల్ మక్బూల్ షాషా, ప్రభుత్వ పాఠశాల హెడ్మాస్టర్ మద్దిలేటి మరియు టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



# బిజెపితోనే దేశ ప్రగతి... పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు




మొయినాబాద్ మున్సిపాలిటీ లోని ఎనికేపల్లి లో ప్రచార నిర్వహిస్తున్న బిజెపి నాయకులు

### ఎనికె పల్లిలో ఇంటింటికి ప్రచార నిర్వహించిన రాజేంద్రనగర్ బిజెపి నాయకులు

### బిజెపి అభ్యర్థి ప్రభాకర్ యాదవ్ కు ఓటు వేయాలని ఇంటింటికి ప్రచారం

### ప్రచారంలో బిజెపికి బ్రహ్మరథం: జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి ఎం వనితారెడ్డి

**మొయినాబాద్, ఫిబ్రవరి 6(ప్రభాత ఉదయం)**

బిజెపితోనే దేశ ప్రగతి, పేద ప్రజల సంక్షేమం జరుగుతుందని అందుకోసం కమలం గుర్తుకు ఓటు వేయాలని బిజెపి మహిళా మోర్చా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మేకల వనితా రెడ్డి ఓటర్లను కోరారు. శుక్రవారం మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఎనికేపల్లి గ్రామం లో రాజేంద్రనగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో 9 వ వార్డ్ బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థి ప్రభాకర్ యాదవ్ కు మద్దతుగా ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కమలం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు..ఈ ఆమె మాట్లాడుతూ... ప్రచారంలో ఎక్కడికి వెళ్లినా కేంద్రంలోని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని ప్రజలు సమర్థిస్తున్నారని దేశం అన్ని రంగాల్లో ప్రగతి పథంలో ముందుకు వెళ్లడంతో పాటు, పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి నాయకత్వంలో పార్లమెంటులోని అన్ని మున్సిపాలిటీలను బిజెపి కైవసం చేసుకోవడం ఖాయమని ఆమె ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా మీడియా కన్వీనర్ కొత్త సోల్కర్ రెడ్డి, డివిజన్ నాయకులు బండారి బాలకృష్ణ,జనరల్ సెక్రటరీ రాజశేఖర్ రెడ్డి,మల్లేష్ చారి,శ్రీనివాస్ రెడ్డి,అంబికా,పద్మావతి, శివ,సుధాకర్ రెడ్డి,శివ , నాయకులు పాల్గొన్నారు.



లక్ష్మిగూడ రాజీవ్ గృహ కల్ప లో రోడ్లపై పారుతున్న మురుగునీటి ని చూపుతున్న బీ ఆర్ ఎస్ నాయకులు

# రోడ్డుపై మురుగునీరు పారుతున్న పట్టించుకోరా... ?

### ప్రజా ప్రతినిధులను అధికారులను ప్రశ్నించిన బీఆర్ఎస్ నాయకులు

### శుభోధయం కార్యక్రమంలో లక్ష్మీగూడ రాజీవ్ గృహకల్ప, వాంబే కాలనీలలో బీఆర్ఎస్ నాయకుల పర్యటన

**బుద్వేల్, ఫిబ్రవరి 6 (ప్రభాత ఉదయం)**

బీఆర్ఎస్ మైలార్దేవుపల్లి డివిజన్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం హలో శుభోధయం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డివిజన్ పరిధిలోని లక్ష్మీగూడ రాజీవ్ గృహ కల్ప వాంబే కాలనీలలో ఆ పార్టీ నాయకులు పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బీఆర్ఎస్ మైలారేవుపల్లి డివిజన్ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేశ్ ఆధ్యక్షతనజరిగిన హలో శుభోదయం కార్యక్రమం జరిగింది. లక్ష్మీగూడ రాజీవ్ గృహ కల్ప లో డ్రైనేజీ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, గడిచిన రెండు సంవత్సరాలుగా డ్రైనేజీ వీధులలో పారుతున్న అదికారులు గాని, ప్రజా ప్రతినిధులు గాని పట్టించుకోవడం లేదన్నారు. ఇటీవల కొన్ని దినపత్రికలలో డ్రైనేజీ సమస్య గురిం చి రాగా తాత్కాలిక పనులు చేశారని, తిరిగి యదావిదిగా డ్రైనేజీ నీరు రోడ్లపై పారుతుందని స్థానికులు బీఆర్ఎస్ నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రజా ప్రతనిధులకు ఎన్ని సార్లు చెప్పిన పట్టించుకోవడం లేదన్నారు. పేదలు నివసించే ప్రాంతాలలో సమస్యలను జలమండలి అధికారులు పట్టించుకోరా అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మైలార్షవల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్ వెంకటేశ్ మాట్లాడుతూ, రాజీవ్ గృహ కల్ప నివాసాలలో చిన్నగా డ్రైనేజీ పైపులు వేశారని వాటిని పెద్ద పైపులుగా మార్చాలన్నారు. అందుకోసం జలమండలి అధికారులు వెంటనే అంచనాలు వేసి పనులు చేపట్టాలన్నారు. లేనట్లయితే పేదలందరితో కలసి జలమండలి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కోట్లాది రూపాయలు మంజూరు చేస్తున్నామని చెబుతున్న అధికారులు, ప్రజా ప్రతనిధులకు లక్ష్మీగూడ రాజీవ్ గృహ కల్ప ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు కనిపించడం లేదా అని అన్నారు. దుర్వాసన, రోడ్డపైన మురుగునీరు ప్రవాహం మధ్య పేదలు జీవిస్తున్నారని, దీంతో చాలా మంది అనారోగ్యాల పాలవుతున్నారన్నారు. ఈ సమస్య ను వెంటనే పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు గుమ్మడి కుమార్, జగన్, జయమ్మ, బుజ్జమ్మ, శేఖర్, బీఆర్ఎస్ నాయకులు డి రమేశ్ ముదిరాజ్, నోముల రాము యాదవ్. అక్కెం రాఘవేందర్ యాదవ్, ఎడ్లకాడి సూర్యం తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ కౌన్సిలర్ల గెలుపే లక్ష్యంగా ముమ్మరంగా ప్రచారం

### ప్రచారంలో పాల్గొన్న తినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు,

### జనగామ నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

**జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 06(ప్రభాత ఉదయం):**

జనగామ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ల అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రచారంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డిలు శుక్రవారం 7వ వార్డు అభ్యర్థి షమీం సుల్తానా (బాబా), 8వ వార్డు అభ్యర్థి ఎర్ర రజిని, 10వ వార్డు అభ్యర్థి నీరేటి రజిని ల గెలుపు కోసం ముమ్మరంగా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి, జనగామ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, కొమురవెల్లి దేవస్థానం చైర్మన్ గంగం నర్సింహా రెడ్డి, వార్డు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో ఎకో క్లబ్ ఆధ్వర్యంలో "వేస్ట్ టు వెల్త్"

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 6(ప్రధాత ఉదయం)**

ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఎకో క్లబ్ ఆధ్వర్యంలో "వేస్ట్ టు వెల్త్" కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ట్రైనర్ మౌనిక ఆధ్వర్యంలో విద్యార్థినులకు వేస్ట్ క్లాత్‌ను ఉపయోగించి బ్యాగులు, డోర్ కర్టెన్లు వంటి ఉపయోగకరమైన వస్తువులను తయారు చేసే విధానంపై ప్రాయోగిక అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థినుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడంతో పాటు, వ్యర్థాలను పునర్వినియోగం చేసి ఆదాయ వనరులుగా మార్చుకోవచ్చనే ఆలోచనను నాటడం జరిగింది.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. మీనాక్షి ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థినుల్లో సృజనాత్మకతను పెంపొందించడమే కాకుండా స్వయం ఉపాధి అవకాశాలకు దారి చూపుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎకో క్లబ్ కోఆర్డినేటర్ యం. దేవుజా మరియు వైస్ ప్రిన్సిపాల్ సీజీ లక్ష్మీప్రసాద్ , అధ్యాపక బృందం , విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# వామనపల్లిలో చిరుత పులి సంచారం?

### భయాందోళనకు గురవుతున్న గ్రామస్తులు

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 6(ప్రభాత ఉదయం)**



ధరూర్ మండలం వామన్ పల్లి గ్రామ పంచాయతీలో గల నల్లగుట్ట ప్రాంతంలో గుర్తు తెలియని జంతువు ఆవుదూడను ఎత్తుకెళ్లడంతో గ్రామస్తులలో ఆందోళన మొదలైంది. మొదట గుర్తు తెలియని జంతువు జాడలు కనిపించాయని, చిరుత పులి లేక హైనా అనేది అనుమానాలు ఉండటంతో గ్రామ సర్పంచ్ పర్ణికా కృపాకర్ రెడ్డి అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. అటవీ శాఖ అధికారిలు పరిసర ప్రాంతాలను పరిశీలించారు. కొన్ని చోట్ల జాడలు కనపడటంతో వాటి కొలతలు సేకరించారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# అక్రమ మద్యం పట్టివేత

### యాభై వేల విలువైన మద్యం కారు సీజ్ చేసిన బొల్లారం పోలీసులు

**పటాన్ చెరు, ఫిబ్రవరి 6 (ప్రభాత ఉదయం):**




బెల్ట్ షాపులో మద్యం అమ్మితే ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చనే ఉద్దేశంతో, చాకలి మహేష్ అనే వ్యక్తి వైన్స్ షాప్ ల నుండి మద్యం తరలిస్తుండగా మార్గమధ్యంలో పోలీసులు పట్టుకున్నారు. అధిక ధరకు మద్యం అమ్ముదామనుకుని తన స్విఫ్ట్ కార్ లో అక్రమంగా మద్యం తరలిస్తుండగా నమ్మదగిన సమాచారం ద్వారా వాహనాల తనిఖీలు చేపట్టగా అతని వద్ద కారు లో మొత్తం 78 లీటర్ల రూ. 19,500 ల విలువ చేసే బీర్లు, సుమారు 26.640 లీటర్ల రూ 29,304 విలువచేసే విస్కీ, మొత్తం గల మద్యం, మొత్తం సుమారు 104 లీటర్ల 216 మద్యం బాటిళ్ళు లభించగా ఒక స్విఫ్ట్ కారును సీజ్ చేసి అతనిపై కేసు నమోదు చేసినట్లు బొల్లారం పోలీస్ ఇన్స్పెక్టర్ ఎం రవీందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఎలాంటి అనుమతులు లేకుండా మద్యం అమ్మినా, కలిగి ఉన్నా అట్టి వ్యక్తుల పై చట్ట రీత్యా చర్య తీసుకుంటామని బొల్లారం పోలీస్ ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు.



ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు

# క్యాట్ అకాడమి నిర్వహించిన పోటీ పరీక్షలలో ఆదిత్య టాలెంట్ హై స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**బుద్వేల్, ఫిబ్రవరి 6 (ప్రభాత ఉదయం)**

నాలెడ్జ్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (క్యాట్) ఆకాడమీ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన టాలెంట్ టెస్ట్ లో కాటేదాన్ వెంకటేశ్వర కాలనీ లో గల ఆధిత్య టాలెంట్ హై స్యూల్ విధ్యార్థులు ప్రతిభ కనబరిచారు. పాఠశాల కు చెందిన పి వికాస్ రెడ్డి పోటీ పరీక్షలలో 7వ ర్యాం కు సాదించి హాంకాంగ్ లోని స్పేస్ మ్యూజియం ను తిలకించడానికి అర్హత సాదించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సంకూరి జయప్రకాశ్ మాట్లాడుతూ, దేశానికి ఉత్తమ శాస్త్రవేత్తలుగా, మేధావులుగా విద్యార్థులను అందించడానికి తమ పాఠశాల ఆధ్వర్యంలో కృషి చేస్తున్నామన్నారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి దానికణుగుణంగా వారిని తీర్చిదిద్దడానికి ప్రయత్నం చేసు న్నామన్నారు. పి వికాస్ రెడ్డి క్యాట్ పోటీ పరీక్షలో 7వ ర్యాంకు సాదించి హాంకాంగ్ స్పేస్ మూజియం తిలకించడానికి అర్హత సాదించగా, ఇ మనోజ్ కుమార్, ఎం పుష్ప, ఎస్ లాస్య, జాతీయ స్థాయిలో 98వ స్థానంలో, ప్రవీణ్ కుమార్, బలరామ్ 130వ ర్యాంకు సాధించి బెంగుళూరు లోని ఇస్రో సెంటర్ సం దర్శనకు అర్హత సాదించారు. వి ప్రవీణ్ 17వ, కె శ్రీకాంత్ రెడ్డి 22వ ర్యాంక్లతో కోల్ కత్తా కు, కె ఐశ్వర్య 211వ ర్యాంకు, రాజీవ్ యాదవ్ 235వ ర్యాంకు, సాదించి హైదరాబాద్ లోని బిర్లా ప్లానిటోరియం సం దర్శనకు అర్హత సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ అనిత రామక్రిష్ణ, ప్రిన్సిపాల్ క్రిష్ణారెడ్డి లు పాల్గొన్నారు.



9 వార్డు ప్రచారం సునీత రావు

# మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

### 9 వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి వంగాల కళ్యాణి మల్లారెడ్డిని గెలిపించండి

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మొగిలి సునీత రావు

**జనగామ జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 06(ప్రభాత ఉదయం):**

జనగామ మున్సిపాలిటీ ఎన్నికలలో 9 వార్డు కౌన్సిలర్ అభ్యర్థి వంగాల కళ్యాణి మల్లారెడ్డి ని గెలిపించాలని, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మొగిలి సునీత రావు వార్డు ప్రజలను కోరారు. శుక్రవారం జనగామ మున్సిపాలిటీ ఎన్నికలలో 9 వార్డు ప్రచారానినికి ముఖ్య అతిధిగా వచ్చిన సునీత రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళలకు రాజకీయ, ఆర్థిక విషయాలలో అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. మహిళల పేరు మీద ఇందిరమ్మ ఇండ్లను, ఆర్టిసి బస్సు లలో ఉచిత ప్రయాణం, రాజకీయంగా 33 శాతం సీట్ల ను ఇస్తూన్న, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని ఈ మున్సిపాల్ ఎన్నికలలో అధిక స్థానాలలో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కో ఆర్డినేటర్ నీలం పద్మ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు పిన్నింటి కావ్య శ్రీ రెడ్డి, బుట్రెడ్డి శ్రీలత రెడ్డి, జనగామ జిల్లా అధ్యక్షురాలు బడికే ఇందిరా, జిల్లా వైస్ ప్రెసిడెంట్ మున్ని బేగం, పట్టణ మహిళా అధ్యక్షురాలు ఇస్తారి శ్రీలత, నల్లకుంట సర్పంచ్ బానోత్ మహేందర్ నాయక్, వివిధ మండలాల మహిళా అధ్యక్షురాల్లు, వార్డు ఇంచార్జు హరీష్, కాంగ్రెస్ నాయకులు యాకుబ్, హబీబ్, విశాల్, చందర్, ప్రవీణ్, రంజిత్, వార్డు మహిళలు, పెద్ద ఎత్తున పాల్గొని విస్తృతంగా ప్రచారం చేశారు.



# గడ్డపోతారం మున్సిపాలిటీ

### ఆరో వార్డులో బిఆర్ ఎస్, స్వతంత్ర అభ్యర్థుల ముమ్మరంగా ప్రచారం

**పటాన్ చెరు, ఫిబ్రవరి 6**

(ప్రభాత ఉదయం): గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని జి ఎం ఆర్ కాలనీలలో బిజెపి, స్వతంత్ర అభ్యర్థులు జోరుగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గండి స్వప్న ఇంటింటా తిరుగుతూ ప్రచారం నిర్వహించారు.ఈనెల 11 ను జరిగే పోలింగ్ లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.

**భాజపా అభ్యర్థి అఖిల జోరుగా ప్రచారం**

ఆరో వార్డు భాజపా అభ్యర్థి అఖిల జోరుగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్సీ అంజిరెడ్డి భాజపా అభ్యర్థి తరఫున ప్రచారం నిర్వహించారు.

**స్వతంత్ర అభ్యర్థి సరిత విస్తృత ప్రచారం**

ఆదరించండి మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని ఆరో వార్డు స్వతంత్ర అభ్యర్థి చిట్ల సరిత సత్యనారాయణ అన్నారు. శుక్రవారం జిఎంఆర్ కాలనీలో ఇంటింటా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఓటర్లతో మాట్లాడుతూ తన భర్త సర్పంచిగా ఉన్నప్పుడు మూడు కోట్ల రూపాయలతో ఎన్నో అభివృద్ధి పనులు చేశామని, కాలనీలలో రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.కాలనీ మరింత అభివృద్ధి చేసేందుకు బ్యాట్ గుర్తు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.



## ఇడ్లీల్లో ప్రొటీన్ అధికంగా ఉండాలంటే..!

బ్రేక్‌ఫాస్ట్ అనగానే సౌతిండియన్ క్లాసిక్స్ ఇడ్లీ, దోశలే ముందుగా అందరికీ గుర్తుకొస్తాయి. పోషకాలతో కూడిన ఈ అల్పాహారాలు గంటల కొద్దీ కడుపు నిండిన భావనను కలిగిస్తాయి. అయితే ఇడ్లీల్లో మన శరీరానికి శక్తిని అందించే ప్రొటీన్లు ఎంతవరకూ ఉంటాయనే వివరాలను ఆహార నిపుణులు క్రిష్ అశోక్ అందించారు. ఇడ్లీల్లో మినప పప్పు ఉండటంతో ప్రొటీన్ అధికంగా ఉంటుందనే అంచనాలు సరైనవి కాదని ఇవి మనం అనుకునే ప్రొటీన్ హీరోలు కావని అశోక్ చెబుతున్నారు. ఇడ్లీలో ఒకటి నుంచి రెండు గ్రాముల మించి ప్రొటీన్ ఉండదని, ఓ పూరీలో ఉండే ప్రొటీన్‌తో ఇది సమానమని చెప్పారు. ఇడ్లీ పిండిలో తగినంత పప్పు ఉండకపోవడం ప్రధాన కారణమని, ఇడ్లీ పిండిలో మూడొంతులు రైస్, ఓ వంతు మినపప్పు ఉంటుంది. ఇది చాలా తక్కువ పరిమాణమని క్రిష్ అశోక్ చెబుతున్నారు. రెస్టారెంట్స్‌లో పప్పు శాతం ఇంకా తక్కువగా ఉంటుందని అన్నారు. అధిక ధర కారణంగా పప్పులను వారు మరింత తక్కువగా వాడతారని చెప్పారు. పప్పు కూడా ప్రొటీన్‌కు ముఖ్యమైన వనరు కాదని అన్నారు. ఇక ఇడ్లీలో ప్రొటీన్ అధికంగా ఉండాలంటే ఇడ్లీ పిండిలో రైస్ కంటెంట్‌ను తగ్గించి పప్పును ఎక్కువగా జోడించాలని సూచించారు. ప్రొటీన్ అధికంగా ఉండేందుకు మినపప్పు బదులు సోయాబీన్స్ వాడాలని చెప్పారు. 100 గ్రాముల సోయాబీన్‌లో 36 గ్రాముల ప్రొటీన్ ఉంటుంది. సోయాబీన్‌ను వాడటం ద్వారా ఒక ఇడ్లీలో నాలుగు గ్రాముల ప్రొటీన్ లభిస్తుందని క్రిష్ అశోక్ చెబుతున్నారు.






## ఆహారంతో ఆక్సిజన్

స్ట్రాబెర్రీ: అత్యధిక స్థాయిలో యాంటిఆక్సిడెంట్లు లభించే పండ్లలో స్ట్రాబెర్రీలు ముందుంటాయి. ఇవి శరీరంలోకి ప్రవేశించే వ్యాధికారక బ్యాక్టీరియాను నాశనం చేస్తాయి. వీటిలోని పాలీఫినాల్ సమ్మేళనాలు.. ఆరోగ్యానికి ఎంతో మేలుచేస్తాయి. స్ట్రాబెర్రీల్లో సమృద్ధిగా దొరికే విటమిన్ సి మూలకాలు.. శరీరంలోని పోషక లోపాలను సవరిస్తాయి. వీటిని తరచుగా తీసుకోవడం వల్ల శరీరానికి కావాల్సినంత శక్తి లభించడంతోపాటు ఆక్సిజన్ స్థాయులూ పెరుగుతాయి.


మామిడి: రుచిలోనే కాదు.. మనిషికి ఆరోగ్యాన్ని ప్రసాదించడంలోనూ మామిడి పండు రారాజే! మామిడి పండ్లలో 'బీటా కెరోటిన్' అనే పదార్థం ఉంటుంది. రోగనిరోధక శక్తిని పెంచడంలో ఇది ఎంతో సాయపడుతుంది. ఇందులో ఉండే విటమిన్ ఎ, విటమిన్ సి.. శరీరానికి అనేక వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తాయి. వీటిని తినడం వల్ల శరీరంలో ఆక్సిజన్ లెవెల్స్ కూడా పెరుగుతాయి.

# కంటి ఆరోగ్యం జాగ్రత్త



**ఈ అలవాట్లు మానుకావాల్సిందే! అత్యంత ప్రధానమైనవే అయినప్పటికీ రోజువారీ పనుల్లో పడిపోయి కండ్ల ఆరోగ్యం గురించి మనం అంతగా పట్టించుకోం. అయితే, గంటల తరబడి డిజిటల్ తెరలకు అతుక్కుపోవడం, బల్బుల కాంతిలో గడపడం, ఆధునిక జీవనశైలి మన కండ్ల ఆరోగ్యానికి హాని చేస్తున్నాయి.**

అత్యంత ప్రధానమైనవే అయినప్పటికీ రోజువారీ పనుల్లో పడిపోయి కండ్ల ఆరోగ్యం గురించి మనం అంతగా పట్టించుకోం. అయితే, గంటల తరబడి డిజిటల్ తెరలకు అతుక్కుపోవడం, బల్బుల కాంతిలో గడపడం, ఆధునిక జీవనశైలి మన కండ్ల ఆరోగ్యానికి హాని చేస్తున్నాయి. మొదట్లో ఏమంత ఇబ్బందిగా అనిపించకపోయినా ఈ



అలవాట్లు దీర్ఘకాలంలో కంటి సమస్యలకు అంటుకడతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కంటి సమస్యలకు కారణమయ్యే కొన్ని అలవాట్ల పట్ల శ్రద్ధ చూపాలని సలహా ఇస్తున్నారు.

### డిజిటల్ తెరల దెబ్బ

స్మార్ట్‌ఫోన్లు, టీవీలు, కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌ల తెరలను గంటల తరబడి చూస్తుండటంతో కండ్లు ఒత్తిడికి గురవుతాయి. దీంతో పొడిబారడం, మంట, చూపులో సమస్యలు మొదలైనవి తలెత్తుతాయి. ఇవన్నీ అలా ఉంచితే తెరల నుంచి సోకే బ్లూ లైట్ మన నిద్రా చక్రం మీద దుష్ప్రభావం చూపుతుంది. డిజిటల్ పరికరాల వాడకం తప్పనిసరి కాబట్టి, 20 20 20 నియమాన్ని పాటించాలి. ప్రతి ఇరవై నిమిషాలకోసారి ఇరవై సెకండ్లు విరామం తీసుకోవాలి. ఓ ఇరవై అడుగుల దూరంలో ఉన్న వస్తువును చూడటమే ఈ విధానం. చిన్నపిల్లలు అదేపనిగా డిజిటల్ తెరలకు అతుక్కుపోతే హ్రస్వదృష్టి సమస్య తలెత్తుతుంది. కాబట్టి, ఆరుబయట ఆటలకు ప్రాధాన్యం ఇవ్వాలి.

### సమస్య నిర్లక్ష్యం

తలనొప్పి, ఎక్కువ రోజులు కండ్లు పొడిబారడం, అలసిపోయినట్టు ఉండటం మొదలైనవి తీవ్రమైన కంటి సమస్యలకు తొలి సంకేతాలు. వీటిని నిర్లక్ష్యం చేస్తే మరిన్ని సమస్యలు తలెత్తుతాయి. కాబట్టి కండ్లలో అసౌకర్యంగా ఉన్నా, చూపులో ఇబ్బందిగా అనిపించినా కండ్ల డాక్టర్‌ను సంప్రదించడం మంచిది. నిర్లక్ష్యం చేయకూడదు.

### రక్తంలో చక్కెర.. రక్తపోటు

ఆరోగ్యకరమైన శరీరంతోనే ఆరోగ్యకరమైన కండ్లు సాధ్యమవుతాయి. ఒకవేళ మధుమేహం, అధిక రక్తపోటు ఉంటే కండ్ల మీద దుష్ప్రభావం పడుతుంది. మధుమేహ రోగుల్లో కంటి శుక్లాలు, గ్లకోమా, డయాబెటిక్ రెటినోపతీ, కంటి ఇన్ఫెక్షన్లు తలెత్తే ముప్పు ఎక్కువ. కాబట్టి రక్తపోటు, రక్తంలో చక్కెర స్థాయులు, కొలెస్ట్రాల్ స్థాయులను అదుపులో పెట్టుకోవడంఅత్యవసరం.

### సొంతవైద్యం వద్దు

కండ్లకు ఏదైనా ఇబ్బంది వస్తే డాక్టర్ దగ్గరికి వెళ్లకుండా మనకు తెలిసిన వైద్యమో, తెలిసినవాళ్లు చెప్పిందో చేసేసుకుంటూ ఉంటాం. ఇక స్థానిక మందుల దుకాణానికి వెళ్తే కంటిమంట, అసౌకర్యానికి మామూలు డ్రాప్స్ ఇస్తాడు. అయితే, వీటిలో స్టెరాయిడ్స్ ఉండే అవకాశం ఉంటుంది. దీర్ఘకాలంలో ఇవి కండ్లకు హానిచేస్తాయి. కాబట్టి, కంటి డాక్టర్ సూచించిన డ్రాప్స్ మాత్రమే వాడాలి.

### అల్ట్రావయొలెట్ కిరణాలు

సూర్యుడి కాంతిలో అల్ట్రావయొలెట్ (యూవీ) కిరణాలు కూడా ఉంటాయి. తగిన జాగ్రత్తలు తీసుకోకుండా ఎండలో తిరిగితే కాలం గడిచేకొద్దీ కండ్లలో శుక్లాలు, మాక్యులర్ డిజనరేషన్ (వయసు పెరిగే కొద్దీ తలెత్తే దృష్టిలోపం) లాంటి సమస్యలు తలెత్తుతాయి. సన్ గ్లాసెస్ వాడటం వల్ల అల్ట్రావయొలెట్ కిరణాల నుంచి కండ్లను రక్షించుకోవచ్చు. మనం వాడే సన్‌గ్లాసెస్ కూడా యూవీ ఏ, యూవీ బీ రేడియేషన్ నుంచి కూడా రక్షణను ఇచ్చేవై ఉండాలి.

### సిఫారసు చేయని అద్దాలు

కంటి చూపు బాగుండాలన్నా, కంటి సమస్యల తొలి సంకేతాలను గుర్తించాలన్నా క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలి. అయితే, చాలామంది వీటి గురించి అంతగా పట్టించుకోరు. తమ చూపు బాగానే ఉందనుకుని కంటి అనారోగ్య లక్షణాలను నిర్లక్ష్యం చేస్తారు. మరో విషయం డాక్టర్లు సూచించిన కళ్లద్దాలు వాడకపోతే సమస్య ముదిరిపోతుంది. కాబట్టి, కంటి ఆరోగ్యం కాపాడుకోవడానికి నలభై లోపువాళ్లయితే రెండేండ్లకోసారి, నలభై దాటితే ఏడాదికోసారి పరీక్షలు చేయించుకోవడం తప్పనిసరి.

# గర్భిణులకు డెంగీ గండం

## నిర్లక్ష్యం చేస్తే ఇద్దరికీ ప్రమాదకరమే



వర్షకాలం వచ్చిందంటే చాలు డెంగీ, మలేరియా వంటి విషజ్వరాలు ప్రబలుతుంటాయి. అయితే, ఇతర జ్వరాలకంటే డెంగీ పేరు వినగానే ఆందోళన ఎక్కువగా కలుగుతుంది. నిజానికి డెంగీ సాధారణ సింప్టమాటిక్ ట్రీట్‌మెంట్‌తోనే నయమవుతుంది. కానీ, చికిత్స సకాలంలో అందించాల్సి ఉంటుంది. ఇకపోతే పిల్లలు, పెద్దలకు డెంగీ వస్తేనే తెగ భయపడిపోతాం. అలాంటిది గర్భిణులకు వస్తే పరిస్థితి ఏంటనేది మరింత కంగారుపెట్టే అంశం. డెంగీ బారినపడ్డప్పుడు గర్భిణులు సాధారణ రోగుల్లా ఏవో కొన్ని మందులు వాడటానికి వీలుండదు. పూర్తిగా వైద్యుల పర్యవేక్షణలోనే చికిత్స తీసుకోవాలి. పైగా గర్భిణులకు డెంగీ సోకితే అది తల్లీ బిడ్డలు ఇద్దరికీ కొంచెం ప్రమాదకరమే. కాబట్టి, గర్భిణులకు డెంగీ జ్వరం రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఒకవేళ వస్తే ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతాయి, చికిత్స ఎలా తీసుకోవాలో అవగాహన ఉంటే మంచిది.

వానాకాలంలో సీజనల్ వ్యాధులతోపాటు డెంగీ, మలేరియా, డయేరియా తదితర రోగాలు జనాలను చుట్టేస్తుంటాయి. ప్రతి ఇంటినీ ఏదో ఒక సీజనల్ వ్యాధి పలకరిస్తుంది. వాస్తవానికి డెంగీ, డయేరియా మినహా ఇతర సీజనల్ వ్యాధులు అంత ప్రమాదకరం కాదు. డెంగీ, డయేరియా కూడా సకాలంలో సరైన చికిత్స తీసుకుంటే సాధారణ జ్వరాల్లానే తగ్గిపోతాయి. వీటికి ప్రత్యేక చికిత్స అంటూ ఏదీలేదు. డాక్టర్లను సంప్రదిస్తే వారు సింప్టమాటిక్ ట్రీట్‌మెంటే ఇస్తారు. కాకపోతే ఇది సాధారణ రోగుల విషయంలో మాత్రమే వర్తిస్తుంది. గర్భిణులకు మామూలు చికిత్స పనికిరాదు. డెంగీ, డయేరియా వంటి సీజనల్ వ్యాధులు గర్భిణులపై తీవ్ర ప్రభావం చూపే అవకాశాలు ఉన్నాయి. వీటిని ప్రారంభ దశలో గుర్తిస్తే సాధారణ చికిత్సతో నయం చేయవచ్చు. నిర్లక్ష్యం చేస్తే అది తల్లీ బిడ్డలు ఇద్దరికీ ప్రమాదకరమే.

### ఇమ్యూనిటీ తగ్గుతుంది

మహిళలు గర్భం దాల్చడంతో వారిలో రోగ నిరోధక శక్తి (ఇమ్యూనిటీ) తగ్గిపోతుంది. దీనివల్ల వీరికి ఇన్ఫెక్షన్స్, సీజనల్ వ్యాధులు సోకే అవకాశాలు ఎక్కువ. అందుకే గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి. విటమిన్ సప్లిమెంట్లు తీసుకోవడం మంచిది. అంతేకాకుండా వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా వానాకాలం, చలికాలంలో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశాలు ఎక్కువ. వర్షకాలంలో ఎక్కువగా దోమల కారణంగా డెంగీ, మలేరియా వంటి విషజ్వరాలు వస్తుంటాయి. కాబట్టి, దోమలు కుట్టకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. వీటికితోడు వానలో తడవకుండా, చల్లటి వాతావరణం విషయంలో జాగ్రత్తగా ఉండాలి.

### ఈ జ్వరాలు ప్రమాదకరం

గర్భిణులపై డెంగీ, డయేరియా, కామెర్లు వంటి సీజనల్ వ్యాధులు తీవ్ర ప్రభావం చూపుతాయి. ఇవి తల్లీబిడ్డలు ఇద్దరికీ ప్రమాదకరం. డెంగీ వల్ల రక్తంలో ప్లేట్‌లెట్స్ పడిపోతాయి. ప్రసవం సమయంలో ఇది చాలా ప్రమాదకరం. కామెర్లు వస్తే అవి బిడ్డకు కూడా సోకే ప్రమాదం ఉంటుంది. డెంగీ, మలేరియా, డయేరియా వంటి వ్యాధుల వల్ల తీవ్రజ్వరం, వాంతులు, విరేచనాలు అవుతాయి. దీనివల్ల రోగి డీ-హైడ్రేషన్‌కు గురయ్యే ప్రమాదం ఉంటుంది. ఇది కడుపులో బిడ్డపై తీవ్ర ప్రభావం చూపుతుంది.

### మందులు జాగ్రత్తగా వాడాలి

ఏ అనారోగ్య సమస్య వచ్చినా గర్భిణులు మందులను ఎలా పడితే అలా వాడకూడదు. ముఖ్యంగా యాంటి బయాటిక్స్ కడుపులో ఉన్న బిడ్డపై తీవ్ర ప్రభావం చూపుతాయి. కాబట్టి, చిన్న ఆరోగ్య సమస్య తలెత్తినా వైద్యుల పర్యవేక్షణలోనే చికిత్స చేయించుకోవాలి. వారి సూచనల మేరకే మందులు వాడాలి. ఎందుకంటే వాడే మందులు కడుపులో ఉన్న బిడ్డపై కూడా ప్రభావం చూపుతాయి. ముఖ్యంగా సీజనల్ వ్యాధుల వేళ డాక్టర్ల సలహా తప్పనిసరి. అంతేకాకుండా సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు గర్భిణులు ఫ్లూ వ్యాక్సిన్ తీసుకోవడం శ్రేయస్కరం. ఇలా చేయడం వల్ల రక్షణ లభిస్తుంది. సాధారణంగా 4వ నెలలో ఉన్నప్పుడు ఇన్‌ఫ్లూయెంజా (ఫ్లూ) టీకా ఇస్తారు. గర్భధారణ సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకుని డెంగీ వంటి జ్వరాల ముప్పు నుంచి రక్షించుకోవాలి. డాక్టర్ల సలహాలను తప్పకుండా పాటించాలి. ఇలా చేస్తే తల్లికే కాకుండా కడుపులో ఉన్న శిశువుకూ ఆరోగ్యాన్ని ప్రసాదించిన వాళ్లమవుతాం.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608